19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 25 మే 2025

పేజీలు : 8

### ముగిసిన ప్రభుత్వ ఉపాధ్యాయుల

## కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం రెండో దశ



చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 24 : ఉపాధ్యాయులు సమాజాభివృద్ధికి మూలమని మరియు వారి పాత్ర విశిష్ట మైనదని జిల్లా విద్యాధికారి జనార్ధన రావు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి,కోర్స్ సమన్వయకర్త అశోక్ రెడ్డి,జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి ఇతర ప్రతినిధులతో కలిసి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో గత ఐదు రోజులుగా అట్టహాసంగా కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం రెండో దశ ముగింపు కార్యక్ర మాన్ని ఉద్దేశించి మాట్లా డారు. ఈ సందర్భంగా

2లో



# నావికుడులేని నావలా

# పల్లె పంచాయతీలు

### స్థానిక ఎన్నికలపట్ల ఎందుకింత నిర్లక్ష్యం


### పాలక వర్గాలు లేక, ప్రభుత్వ నిధులు రాక, పడకేసిన అభివృద్ధి

### నాంకేవాస్తే ప్రత్యేకధికారుల పాలన

### తక్షణమే స్థానిక ఎన్నికలు జరుపాలని ప్రజల డిమాండ్

చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 24 : రాష్ట్రంలో గ్రామ పంచాయితీ సర్పంచుల పదవీకాలం ముగిసి 16 నెలలు గడిచినా, ఎన్నికలు నిర్వహించక పోవడంతో నావికుడు లేని నావలా పల్లె పంచాయతీల పరిస్థితి దాపురించించింది. గ్రామంలో ప్రజాప్రతినిదులు లేక తమ బాధలుఎవరికిచెప్పుకోవాలో తెలియక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.పాలక వర్గాలు లేకపోవడంతో 15 వ ఆర్థిక సంఘం కేంద్ర ప్రభుత్వ నిధులు నిలిపివేయడంతో ప్రత్యేక అది కారుల పాలన నామమాత్రమే అయ్యింది.పల్లెలే దేశానికి పట్టు కొమ్మలు అంటూ తెగ పొగిడేసే మేధావులు పల్లె పంచాయితీలకు ఎన్నికలు నిర్వహించకుండా తాత్సారం చేస్తుంటే ఏంచేస్తున్నట్లు. గ్రామపంచాయితీలతోపాటు మండల పరిషత్,జిల్లా ప్రజాపరిషత్ లకు పదవీకాలం ముగిసిన తర్వాత ఎన్నికలు నిర్వహించాల్సింది పోయి రాష్ట్ర ఎన్నికల సంఘం,ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంభించడం

-2లో



### టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్‌ను

## ఆదర్శంగా తీసుకోవాలి

- మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి
- జగిత్యాలలో ఘనంగా టిపిసిసి చీఫ్ జన్మదిన వేడుకలు



చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 24 : టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ క్రమశిక్షణకు మారుపేరు అని, ఆయనను కాంగ్రెస్ కార్యకర్తలు ఆదర్శంగా తీసుకోవాలని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్ లో టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ జన్మదిన వేడుకలను సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి నాయకులు,కార్యకర్తలతో కలిసి కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తగా,ఎన్ఎస్ఎయూఐ. నాయకుడిగా కాంగ్రెస్ పార్టీకి సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్నారని, అసెంబ్లీ ఎన్నికల్లో అందరిని సమన్వయం చేసి రేవంత్ రెడ్డికి అండగా నిలిచి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారన్నారు.

2లో

### గ్రామ పాలన అధికారి

## పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్
- గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన సిసిఎల్ఏ




చురకలు ప్రతి నిధి,జగిత్యాల, మే, 24 : గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు. శనివారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుంచి గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, మే 25న ఆదివారం నాడు ఉదయం 10 30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, జిల్లాలో నోడల్ అధికారి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ఉదయం 8 గంటల వరకు జవాబు పత్రాలను, 9.20 గంటల వరకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్షలు ముగిసిన తర్వాత జవాబు పత్రాలను సరిగ్గా సీల్ చేసి

2లో

## ఏటీఎం కార్డు దొంగిలించి నగదు విత్ డ్రా

**చురకలు విలేకరి ,బీర్పూర్ మే 24 :** బీర్పూర్ మండలంలోని నరసింహులపల్లి గ్రామానికి చెందిన మెరుగు సత్తయ్య అను వ్యక్తి షాపులో నుండి ఏటీఎం కార్డు ను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించి గత మార్చిలో మరియు ఈ నెలలో పలు దఫాలుగా ఏటీఎం నుండి డబ్బులు విత్ డ్రా చేసి మొత్తం 92,500 రూపాయలు.విత్ డ్రా చేయగ అనుమానం వచ్చిన బాధితుడు. బ్యాంకుకు వెళ్లి సరిచూసుకొని మోసపోయానని తెలుసుకొని బీర్ పూర్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రాజు తెలిపారు.

## ఉద్యోగ విరమణ పొందనున్న అధికారికి ఆత్మీయ సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 24 :** ఆర్జీ-3 ఏరియా సివిల్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా మే నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న కార్పోరేట్ సివిల్ విభాగం జనరల్ మేనేజర్ తిరుకోటి సూర్యనారాయణ ను ఆర్జీ-3 సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ వారు ఘనంగా సన్మానించడం జరిగింది. సుదీర్ఘ కాలం వివిధ ఏరియాలలోని గనులు, విభాగాలలో, వివిధ హోదాలలో విధేయతతో, అంకితభావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమని కాంట్రాక్టర్స్ కొనియాడారు.ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సివిల్ కాంట్రాక్టర్స్ అందరూ పాల్గొన్నారు.

## స్ఫూర్తి పురస్కార అవార్డుకు ఎంపిక



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అమ్మ మే 24 :** వసుంధర విజ్ఞాన వికాస మండలి స్ఫూర్తి పురస్కారానికి రానాపూర్ గ్రామానికి చెందిన ప్రభంజన్ రెడ్డి ఎంపికయ్యారు... జూన్ నెల 10వ తేదీ హైదరాబాద్ రవీంద్ర భారతిలో వసుంధర విజ్ఞాన వికాసం మండలి సామాజిక చైతన్య వేదిక 32వ వార్షికోత్సవ సభలో వివిధ రంగాలకు చెందిన వారిని వారి సేవలను గుర్తించి సత్కరించే కార్యక్రమంలో గత మూడు దశాబ్దాలుగా అయ్యప్ప మాలధారణ అయ్యప్ప స్వామి టెంపుల్ అధ్యక్షులుగా చాలామంది భక్తులకు సౌకర్యాలను కల్పిస్తూ. భక్తుల సేవలు అందిస్తూ గుడికి సేవలు అందిస్తున్న సన్నాహంలో నడిచే . భక్తి రసం వైపు మంచి సమాజం నిర్మాణం కోసం కృషి చేస్తున్న ప్రభంజన్ రెడ్డి ని గుర్తించి వసుంధర విజ్ఞాన వికాసమండలి జూరి కమిటీఈ పురస్కారానికి ఎంపిక చేసింది.

## టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...**
మహేష్ కుమార్ గౌడ్ సేవలను అధిష్టానం గుర్తించి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా అవకాశం కల్పించింద న్నారు.బిసి రిజర్వేషన్ల పెంపులో మహేష్ కుమార్ గౌడ్ పాత్ర ఎనలేదని,స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో విజయం సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండ శంకర్, కొత్త మోహన్,గాజెంగి నందయ్య,మన్సూర్,కమటాల శ్రీనివాస్, పిప్పరి అనిత, గాజుల రాజేందర్, జున్ను రాజేందర్, భీరం రాజేష్, గుండ మధు, షేక్ చాంద్ పాషా, అద్నాన్, అతాఉల్లా, కచ్చు హరీష్, రఘువీర్ గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ముగిసిన ప్రభుత్వ ఉపాధ్యాయుల

# కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం రెండో దశ

**మొదటి పేజీ తరువాయి...**వారు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర విడదీయలేనిది మరియు అభివృద్ధికి నాంది అని కొనియాడుతూ ఉపాధ్యాయులు నేటి సమాజంలో వెలువడుతున్న పలు మార్పులకను గుణంగా విషయాలను ఎప్పటికప్పుడు విశ్లేషించుకోవాలని మరియు నూతన పద్ధతులను అవలంబిస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉండాలని చెప్పారు. ఉపాధ్యాయులం దరూ ఉత్తమమైన వారని అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని తెలుపుతూ ఈ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న పలు అనుభవాలను & విషయాలను వృత్తిలో సక్రమంగా అమలు పరచడమే కాకుండా విద్యార్థుల సర్వతోముఖాభి వృద్ధికి కృషిచేసి ఆదర్శంగా నిలవాలని సూచించారు. జిల్లా పరిపాలనాధికారి పమెల సత్పతి ప్రత్యేక చొరవతో రాష్ట్ర విద్యాశాఖ సమన్వయంతో మన కరీంనగర్ జిల్లాలో ఈ కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతున్నదని ఇది చాలా హర్షించదగ్గ విషయమని కొనియాడారు.అదే విధంగా మొదటి దశకు మరియు రెండో దశకు అన్ని రకాలుగా సౌకర్యాలను కల్పించి ఉపాధ్యాయుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ని ప్రత్యేకంగా అభినందించారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సమాజ సేవ చేయడం వలన ఎంతో తృప్తినిస్తుందని మరియు సమాజానికి ఏదో రకమైన సేవ చేయాలన్న తపనతో పలు కార్యక్రమా లను చేపడుతున్నట్లు చెప్పారు. కార్యక్ర మాలలో భాగంగా మీ అందరికీ అవకాశాన్ని కల్పించడం అదృష్టంగా భావిస్తున్నామని తెలుపుతూ అట్టడుగు స్థాయి నుంచి వచ్చిన తను సేవ చేయడానికి ఎల్లప్పుడూ ముందంజలో ఉంటానని చెప్పారు.ఉపాధ్యాయులు సమాజంలో ఉత్తమంగా వ్యవహారం చడమే కాకుండా విద్యార్థుల అభివృద్ధికై అహర్నిశలు కృషి చేసే యంత్రాలని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో అన్ని విధాలుగా సదుపాయాలు కల్పించినందుకు గాను నరేందర్ రెడ్డి ఘనంగా సన్మానించారు & అత్యుత్తమ ప్రతిభ తో ఉత్తమంగా వ్యవహరించిన పలు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పలు మండలాల విద్యాధికారులు, ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు

# గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**మొదటి పేజీ తరువాయి...**
జేఎన్టియూహెచ్ కు అందించాలని, ఉపయోగించని జవాబు పత్రాలను కూడా తప్పనిసరిగా పరీక్ష కేంద్రాల నుంచి సేకరించాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీటింగ్ అరేంజ్మెంట్స్ పక్కాగా ఉండాలని, అభ్యర్థులకు అవసరమైన త్రాగు నీరు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలు కల్పించాలని అన్నారు.పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మేర ఇన్విజిలేటర్ నియమించాలని,అభ్యర్థులు ఏ విధమైన ఎలక్ట్రానిక్ మరియు వాచీలు తీసుకు రావద్దని అన్నారు.పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్ల తో మెడికల్ టీం ఏర్పాటు చేయాలని, పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల రూట్ లలో బస్సు నడపాలని అన్నారు. పరీక్షా కేంద్రాల చుట్టూ పక్కల జిరాక్స్ షాపులు మూసి వేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. ఎస్. లత, వివిధ అధికారులు పాల్గొన్నారు.

# నావికుడు లేని నావలా పల్లె పంచాయతీలు






**మొదటి పేజీ తరువాయి....**
విచారకరమని ప్రజలు వాపోతున్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ప్రతినిధులు లేకుండా తమ పాలన విధానం, ప్రభుత్వ పనితీరు ప్రజల్లోకి ఎలా వెళుతుందనే విషయం గమనించడం లేదా,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే వారికి అనుకూలంగాఫలితాలు వచ్చే అవకాశం ఉండేది.ఎన్నికలనిర్వ హణ ఆలస్యం కావడం ప్రస్తుత ప్రభుత్వానికి కొంతఇబ్బందికరంగా మారిందని చెప్పక తప్పదు. స్థానికంగా ప్రజాప్రతినిధులు లేక ఎమ్మెల్యేలే నియోజకవర్గపరిధి లోని గ్రామాలు, మండలాలకు, జిల్లా పరిషత్ లకు సంబంధించిన వ్యవహారాలు చూడాల్సిన పరిస్థితి ఎదురయ్యింది. ప్రతి పనికి ప్రజలు ఎమ్మెల్యే, చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రజాప్రతినిధులు లేక, గ్రామ, మండల, జిల్లా పరిషత్ లు నిధుల లేమితో అలంకార ప్రాయంగా మారాయి. గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పనకు నిదులేక ఇబ్బంది పడుతున్న పరిస్థితి.రాష్ట్రంలో 12,769 గ్రామ పంచాయితీల పాలక వర్గాల గడువు గత ఏడు జనవరి నెలతో ముగియడంతో ఎన్నికలు నిర్వహిస్తారేమో నన్న ఆశతో పోటీచేసే ఆసక్తి కలిగిన అభ్యర్థులు గ్రామాల్లో ప్రచారాలుకూడా మొదలుపెట్టారు. ఓటర్లకు ఎరవేయడానికిమందు,విందుల తో జేబులుకాలిచేసుకొన్నసంఘటనలు కోకొల్లలు. ఇప్పటికి సర్పంచ్, ఎంపీటీసీ,జడ్పీటీసీ,లు గా పోటీచేసే ఆశావహులు ఓటర్ల మద్దతుకోసం పాట్లు పడుతున్నారనడంలో సందేహం లేదు.ఎన్నికల సంఘం ఎన్నికల ఏర్పాట్లకు అన్ని సిద్ధం చేసినట్లు ప్రకటించి ఆలస్యం చేయడంలో ఆంతర్యమేమిటో తెలియని పరిస్థితి. ప్రజాప్రతినిధుల పదవీకాలం ముగిసాక తిరిగి పాలకులను ఎన్నికల ప్రక్రియ ద్వారా ప్రజలు ఎన్నుకునే విషయంలో జాప్యం చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని పలువురు విమర్శిస్తున్నారు.ఎవరి స్వార్థం కోసమో ఎన్నికల నిర్వాహణ ను వాయిదావేస్తూ రావడం విచార కరం. నావికుడులేని నావలా, సంక్షేమాభివృద్ధి కొరవడి దిక్కుమొక్కు లేని చందంగా తయారైన పల్లె పంచాయితీలకు వెంటనే ఎన్నికలు జరపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.విచారకరమని ప్రజలు

వాపోతున్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ప్రతినిధులు లేకుండా తమ పాలన విధానం, ప్రభుత్వ పనితీరు ప్రజల్లోకి ఎలా వెళుతుందనే విషయం గమనించడం లేదా,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే వారికి అనుకూలంగాఫలితాలు వచ్చే అవకాశం ఉండేది.ఎన్నికలనిర్వ హణ ఆలస్యం కావడం ప్రస్తుత ప్రభుత్వానికి కొంతఇబ్బందికరంగా మారిందని చెప్పక తప్పదు. స్థానికంగా ప్రజాప్రతినిధులు లేక ఎమ్మెల్యేలే నియోజకవర్గపరిధి లోని గ్రామాలు, మండలాలకు, జిల్లా పరిషత్ లకు సంబంధించిన వ్యవహారాలు చూడాల్సిన పరిస్థితి ఎదురయ్యింది. ప్రతి పనికి ప్రజలు ఎమ్మెల్యే, చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రజాప్రతినిధులు లేక, గ్రామ, మండల, జిల్లా పరిషత్ లు నిధుల లేమితో అలంకార ప్రాయంగా మారాయి. గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పనకు నిదులేక ఇబ్బంది పడుతున్న పరిస్థితి.రాష్ట్రంలో 12,769 గ్రామ పంచాయితీల పాలక వర్గాల గడువు గత ఏడు జనవరి నెలతో ముగియడంతో ఎన్నికలు నిర్వహిస్తారేమో నన్న ఆశతో పోటీచేసే ఆసక్తి కలిగిన అభ్యర్థులు గ్రామాల్లో ప్రచారాలుకూడా మొదలుపెట్టారు. ఓటర్లకు ఎరవేయడానికిమందు,విందుల తో జేబులుకాలిచేసుకొన్నసంఘటనలు కోకొల్లలు. ఇప్పటికి సర్పంచ్, ఎంపీటీసీ,జడ్పీటీసీ,లు గా పోటీచేసే ఆశావహులు ఓటర్ల మద్దతుకోసం పాట్లు పడుతున్నారనడంలో సందేహం లేదు.ఎన్నికల సంఘం ఎన్నికల ఏర్పాట్లకు అన్ని సిద్ధం చేసినట్లు ప్రకటించి ఆలస్యం చేయడంలో ఆంతర్యమేమిటో తెలియని పరిస్థితి. ప్రజాప్రతినిధుల పదవీకాలం ముగిసాక తిరిగి పాలకులను ఎన్నికల ప్రక్రియ ద్వారా ప్రజలు ఎన్నుకునే విషయంలో జాప్యం చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని పలువురు విమర్శిస్తున్నారు.ఎవరి స్వార్థం కోసమో ఎన్నికల నిర్వాహణ ను వాయిదావేస్తూ రావడం విచార కరం. నావికుడులేని నావలా, సంక్షేమాభివృద్ధి కొరవడి దిక్కుమొక్కు లేని చందంగా తయారైన పల్లె పంచాయితీలకు వెంటనే ఎన్నికలు జరపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పోలీసుల పనితీరు వల్లె రాష్ట్ర స్థాయి గుర్తింపు

**-ఇబ్రహింపట్నం మాజీ ఎంపిపి నేరెళ్ళ దేవేంధర్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (24) :** ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిచటంలో ఇబ్రహిం పట్నం మండల పోలీసుల పనితిరు అభినందనియం అని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల మాజీ ఎంపీపీ నేరెళ్ళ దేవేంధర్ అన్నారు. శనివారం ఇబ్రహింపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో పోలిస్ స్టేషన్ లో ఇటీవల ఉత్తమ ఎస్ ఎచ్ ఓ గా తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ ఇబ్రహీంపట్నం ఎస్ ఐ అనిల్ ను సన్మాణించి,రివార్డు ఇవ్వటంపట్ల సన్మాణం చేసారు. ఈసందర్భంగా ధేవేంధర్ మాట్లాడుతు రాష్ట్ర స్థాయిలో ఈ అవార్డు రావడం గర్వకారణమని,మండలంలో ప్రజలకు సేవలందిచటం ద్వారా రాష్ట్రంలో పోలిస్ స్టెషన్‌ను 6వస్థానంలో నిలిపటం అదర్శం అన్నారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఏఎంసి చైర్మన్ బోరిగాం రాజు,వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి, మాజీ జడ్టీపీసీ సభ్యుడు కొక్కు పురుషోత్తం,డైరెక్టర్ గుమ్మల రమేష్, సుగుణకర్రావు,మాజీ సర్పంచ్ సోమ ప్రభాకర్,తలరి ఆనంద్,పోనుగంటి వెంకట్, వల్గొట్ నరేష్,జనార్ధన్, పురుషోత్తం,రాజారెడ్డి,మారుతి,నల్ల రామరాజు,బుర్రి ముత్యం,తరి రామనుజం,అశోక్,నగేష్ పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం

**-పారిశుద్ధ్య కార్మికులకు సన్మాణం**




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (24) :** జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఐడిఓసిలో యున్ సి సి ఇ యఫ్ ప్రాజెక్టు సహకారంతో గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్ ల రక్షణ గురించి అవగాహన కోసం శనివారం మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు , గ్రామ పంచాయతీ సిబ్బంది కి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మన కోసం మన ఆరోగ్యం కోసం పరిసరాల పరిశుభ్రత కోసం నిరంతరం కష్టపడి పనిచేసే పారిశుద్ధ్య కార్మికులను గౌరవించుకోవాలని వారు బాగుంటే మనం బాగుంటం మనం బాగుంటే మన ఊరు బాగుంటందని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రఘువరణ్, జిల్లా పంచాయతీ అధికారి మధన్ మెహన్ అన్నారు.అనతరం సిబ్బంది నీ సన్మాణం చేసి అభినందించారు.ఈకార్యక్రమంలోఇబ్రహింపట్నం మండల పంచాయతీ అధికారి రామకృష్ణ రాజు, వేములకుర్తి, ఎర్దండి పంచాయతీ కార్యదర్శి లు గుడురు శ్రీకాంత్, మనోజ్ గ్రామపంచాయతీ సిబ్బంది కనక రాజం, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్వ్యూలకు తప్పని నిరీక్షణ...!

**-వందల మంది దంఖాస్తు దారులు**
**-సౌకర్యాల ఏర్పాటులో అధికారులు విఫలం**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (24) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ప్రతిష్టాత్మకంగా అందచేస్తున్న రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలో సర్టిఫికెట్ ల పరిశీలనకు నిరిక్షణ తప్పటం లేదు జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల పరిషత్ కార్యలయం లో గత ముదు రోజులగా ఎస్సి,ఎస్టి ,బిసి యువవికాసం కోసం అన్ లైన్ లో దరకాస్తు చేసుకోగ మండల పరిషత్ కార్యలయం లో ముదు రోజులుగా వివిధ బ్యాంకు అదికారుల సమక్షంలో ఇబ్రహింపట్నం ఎంపిడిఓ సాంబరి చంద్రశేఖర్ ఇంటర్వ్యులకు మండలం లోని గ్రామలకు చెందిన దరకాస్తు దారులను కార్పోరేషన్ ల వారిగా ఇంటర్వ్యూలకు పిలవగా కనిస వసతులు లేక తిప్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నరు. చెట్ల క్రింద నిరిక్షణ చేసి గంట గంటలు వేచి చుస్తు ఇంటర్వ్యూలకు హజరవు తున్నారు. కనిస సౌకర్యలు లేవని ఇంటర్వ్యూల కు వచ్చిన యువత వాపోతున్నారు.

## విప్‌కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 24 :** బుగ్గారం మండలంలోని గోపులాపూర్ గ్రామంలో నీటి సమస్య ఉందని గ్రామస్తులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన విప్ అడ్లూరి లక్ష్మణ కుమార్ గోపులాపూర్లో బోర్ వేయించారు. శనివారం బోర్ పనులను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల సుభాష్ పరిశీలించారు. బోర్ వేయించడానికి కృషి చేసిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల సుభాష్ లకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోనాయకులు రవీందర్ రెడ్డి, తిరుపతి, రమేస్ తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డును సందర్శించిన కమిషనర్



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, మే 24 :** మెట్ పల్లి పట్టణంలోని డంపింగ్ యార్డును శనివారం మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ సందర్శించారు. ఈ సందర్భంగా డంపింగ్ యార్డులో జరుగుతున్న బయోమైనింగ్ పనులను పరిశీలించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ డంపింగ్ యార్డులో బయో మైనింగ్ పనులను ప్రారంభించామని,వార్డుల్లో ప్రజల నుండి సేకరించిన చెత్తతో బయోమైనింగ్ ద్వారా ఎరువు తయారు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ నాగేశ్వర్రావు,ఏఈ తిరుపతి,సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఐని సన్మానించిన విండో చైర్మన్ శ్రావణ్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (24) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం ఎస్ ఐ అనీల్ ను ఇబ్రహింపట్నం మండలం తిమ్మపూర్ సహకారసంఘం చైర్మన్ బస శ్రావణ్ శనివారం శాలువాలతో సన్మానించారు.ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్రం లోప్రజలకు పోలిసులు అందిస్తున్న సేవలపట్ల ఇబ్రహింపట్నం మండల ఎస్ హెచ్ ఒ 6 వస్థానం లో రావడం పట్ల అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు క్యాతం తిరుపతి రెడ్డి, బండి రాజేష్,తిప్పిరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి డాక్టర్ రఘు ఘన సన్మానం





**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి ,మే 24 :** భారతీయ జనతా పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు, నిత్య సాయి హాస్పిటల్ ఫౌండర్ డాక్టర్ రఘు నూతనంగా ఎన్నికైనటువంటి టీ యూ డబ్ల్యూ జే (ఐ జే యూ) ప్రింట్ మీడియా అధ్యక్షులు బూరం సంజీవ్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్, ఉపాధ్యక్షులు జంగం విజయ్, సాజిద్ పాషా, జాయింట్ సెక్రెటరీ పింజరి శివ,ఆర్గనైజింగ్ సెక్రటరీ ,ఎం.డి సమియోద్దీన్,కార్యవర్గ సభ్యులు షేక్ రఫీ ఉల్లా,పోనుగానీ మహేందర్,యం.డి సోహెల్ ,ఎం.డి హైమద్, కుర్ర రాజేందర్, యానం రాకేష్, ముత్యాల రమేష్, ఆఫ్రోజ్,లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, శ్రీకర్, తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్‌లో బయోమేనింగ్ పనుల పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మే 24 :** మున్సిపల్ కమిషనర్ టి మోహన్ డంపింగ్ యార్డ్ లో బయోమేనింగ్ పనులను పరిశీలించారు కమిషనర్ గారు మాట్లాడుతూ బయో మైనింగ్ వర్క్ ని స్టార్ట్ చేయడం జరిగిందని తెలిపారు వార్డులలో ప్రజల నుండి సేకరించిన చెత్తతో బయోమైనింగ్ ద్వారా ఎరువు తయారు చేయడం జరుగుతుందని తెలిపినారు ఈ కార్యక్రమంలో డి ఈ నాగేశ్వరరావు, ఏఈ తిరుపతి, సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్ మరియు బయోమేనింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తుదారుల్లో ఆందోళన

**చురకలు విలేకరి, రాయికల్, మే 24 :**

పత్రిక ప్రకటన ఇచ్చి కనీసం ఒకరోజు గడువు కూడా ఇవ్వకుండా యుద్ధ ప్రాతిపదికన ఇంటర్వ్యూకు పిలవడంతో దూర ప్రాంతాల్లో ఉన్న రాజీవ్ యువవికాసం దరఖాస్తుదారులు ఇంటర్వ్యూకు హాజరు కాక ఆందోళన చెందుతున్నారు.ప్రభుత్వం యువతకు స్వయం ఉపాధి కల్పించి ఆర్థికంగా ఎదిగేందుకు రూపొందించిన పథకం రాజీవ్ యువ వికాసంకు రాయికల్ పట్టణంలో 1149 మంది దరఖాస్తు చేసుకోగా ఎస్సీలు166, ఎస్టీలు 15, ఈ బీసీలు 46, మైనార్టీలు 132, బీసీలు 790 యువకులు దరఖాస్తు చేసుకున్నారు.ఉన్నతాధికారులు యుద్ధ ప్రాతిపదికన ఇంటర్వ్యూలు నిర్వహిం



చాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశాలు రావడంతో శుక్రవారం పత్రిక ప్రకటన ఇచ్చి కనీసం ఒకరోజు గడువు ఇవ్వకుండానే శనివారం రోజు ఎస్సీ, ఎస్టీ,ఈ బీసీ, మైనార్టీ దరఖాస్తులు 359 రాగా దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించగా సుమారు 230 మంది మాత్రమే హాజరు అయ్యారని మున్సిపల్ కమిషనర్ మనోహర్ తెలిపారు.సుమారు 120 మంది దరఖాస్తుదారులు తమకు సమాచారం తెలియక, సుదూర ప్రాంతంలో ఉన్నవారు ఇంటర్వ్యూకు హాజరు కాలేకపోయామని వాపోయారు. సమయం లేకపోవడంతో ఇంటర్వ్యూకు హాజరు కాని దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూకు అవకాశాన్ని కల్పించాలని అధికారులను కోరుతున్నారు.

**ఇంటర్వ్యూకు అవకాశం కల్పిస్తాం..**

**మనోహర్, రాయికల్ మున్సిపల్ కమిషనర్..**

రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్న యువకులు శని వారం జరిగిన ఇంటర్వ్యూకు హాజరు కాని వారికి అవకాశం కల్పిస్తామని మున్సిపల్ కమిషనర్ మనోహర్ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దరఖాస్తు అభ్యర్థులకు శనివారం నిర్వహించిన ఎస్సీ,ఎస్టీ,ఈ బీసీ,మైనార్టీ ల దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాజరు కాని వాళ్లు ఆదివారం బీసీలకు జరిగే ఇంటర్వ్యూలో హాజరు కావాల్సిందిగా కోరారు.ఆదివారం దరఖాస్తు అభ్యర్థుల ఇంటర్వ్యూ పూర్తి కాకుంటే సోమవారం కూడా ఇంటర్వ్యూ నిర్వహిస్తామని తెలిపారు.

# ముగిసిన ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ

**చురకలు విలేకరి, వెల్గటూర్, మే 24 :** వెల్గటూర్ మండలంలోని ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులకు,ఎస్జిటి ఉపాధ్యాయులకు గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న వృత్యంతర శిక్షణ, కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమం శనివారం విజయవంతంగా ముగిసింది.విద్యార్థుల లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేలా ఉపాధ్యాయులకు బోధన నైపుణ్యాలు మెరుగుపరచడానికి వేసవి సెలవులు శిక్షణ శిబిరాన్ని విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా తొలిమెట్టు కార్యక్రమం విజయవంతంగా అమలు చేసేందుకు తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానంలో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేలా బోధనో పకరణాల సహాయంతో రిసోర్స్ పర్సన్లు ఉపాధ్యాయులకు శిక్షణను ఇచ్చారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి బోనగిరి ప్రభాకర్ మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో అమలుపరచి విద్యార్థుల పురోభివృద్ధికి పాటుపడాలని, తద్వారా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో



డిఆర్పి నీలం సంపత్ కుమార్, వివిధ సబ్జెక్టుల రిసోర్స్ పర్సన్లు గోనే సత్తయ్య, సాగర్,మహేష్,రమేష్, శ్రీనివాస్, రమాదేవి,శ్రీనివాస్, కల్పన, సిఆర్పి వైద్య వెంకటేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని విద్యాబోధన చేయాలి



**-జిల్లా విద్యాశాఖ అధికారి రాము**

**చురకలు విలేకరి, మల్లాపూర్, మే 24 :** విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని విద్యాబోధన చెయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాము ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం మండలంలోని రాఘవపేట గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ శిభిరం ముగింపు కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి ముఖ్యఅతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా విద్యాధికారి మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం ప్రతి పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని, ఆంగ్ల బోధన చేస్తూనే విద్యార్థుల ద్వారా ఆంగ్లంలో కమ్యూనికేషన్ స్కిల్స్ పై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆంగ్లంలో సరళంగా మాట్లాడేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి దామోదర్ రెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## జూదరులపై టాస్క్‌ఫోర్స్ దాడులు



**- తొమ్మిది మంది అరెస్ట్**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 24 :**

గన్నేరువరం పోలీస్ స్టేషన్ పరిధిలోని పరువెళ్ల గ్రామంలో మూడు ముక్కల పేకాట ఆడుతున్న స్థావరం పై టాస్క్‌ఫోర్స్ పోలీసులు మెరుపుదాడి చేసి తొమ్మిది మంది జూదరులను అదుపులోకి తీసుకున్నారు. మరో ముగ్గురు పరారయ్యారు. వారి వద్ద నుండి రూ. 25,470/- నగదుతో పాటు పేకాట ఆడేందుకు ఉపయోగించిన కార్డులను స్వాధీనం చేసుకున్నారు.శుక్రవారం రాత్రి టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో సిబ్బంది పరువెళ్ల గ్రామ శివారులోని ఒక ఇంట్లో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న మూడు ముక్కల పేకాట స్థావరంపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ దాడుల్లో తొమ్మిది మంది జూదరులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడగా, మరో ముగ్గురు పోలీసులు వస్తున్నారన్న సమాచారంతో అక్కడి నుండి పారిపోయారు. పట్టుబడిన వారి నుండి స్వాధీనం చేసుకున్న నగదు, పేకాట సామగ్రిని తదుపరి చర్యల నిమిత్తం గన్నేరువరం పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

## రాజీవ్ యువ వికాసం పథకం ఇంటర్వ్యూలు

**చురకలు విలేకరి, కోరుట్ల, మే 24 :** రాజీవ్ యువ వికాసం పథకం క్రింద దరఖాస్తు చేసుకున్న వారికి కార్పొరేషన్ వారు ఈ నెల 24 నుండి మే 26 ఉదయం 10 గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు కోరుట్ల మున్సిపల్ కమిషనర్ అల్లే మారుతి ప్రసాద్ తెలిపారు. ఈ ఇంటర్వ్యూకు వచ్చేవారు ఆన్లైన్ దరఖాస్తు ఫారంతో పాటు ఆధార్ కార్డ్ ,రేషన్ కార్డ్,కుల ధృవీకరణ పత్రము, ఆదాయ ధృవీకరణ పత్రము,బ్యాంక్ ఖాతా,రెండు ఫోటోలు, పాన్ కార్డ్,సదారెం సర్టిఫికేట్ ఉన్నట్లయితే తీసుకోరాగలరని కోరారు.



## విద్యార్హత నిబంధనతో చాలా మంది జీ.పి.ఓ. పరీక్షకు దూరం

**చురకలు విలేకరి, జగిత్యాల, మే 24 :** గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థ ను బలోపేతం చేసేందుకు ఈ నెల మే 25 ఆదివారం జరిగే జీపీవో పోస్టుల (గ్రామ రెవెన్యూ అధికారి)రాత పరీక్ష కు డిగ్రీ,ఐదేళ్ల సర్వీస్ తో పాటు ఇంటర్ విద్యార్హత పెట్టారని,.దీనికి తోడు పాత సర్వీసు ను పరిగణనలోకి తీసుకోమని స్పష్టం చేయడం తో రాష్ట్ర వ్యాప్తంగా,జిల్లాల్లో చాలామంది పూర్వ వీ.ఆర్.ఏ.లు, వీ.ఆర్.ఓ.లు జీ.పి.ఓ.పరీక్ష కు దూరమయ్యారని పూర్వ వీ.ఆర్.ఏ,వీ.ఆర్.ఓ.ల సంఘాల జగిత్యాల జిల్లా గౌరవ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ పేర్కొన్నారు. పలు ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న వి.ఆర్.ఏ,వీ.ఆర్.ఓ.లలో చాలా మంది విద్యార్హత లేని కారణంగా జీ.పి.ఓ పరీక్ష కు దూరమయ్యారని,.పరీక్షల కు అర్హత కలిగి,హాజరవుతున్న అభ్యర్థులు ఎలాంటి ప్రశ్నలు అడుగుతారో..సిలబస్ ఏమిటో తెలియక నిజంగానే పరీక్ష ఎదుర్కొంటున్నారని ఆయన అసోసియేషన్ తరపున అభిప్రాయం వ్యక్తం చేశారు.



## మల్లాపూర్ ఆర్టీసీ బస్సు సర్వీసులను పెంచాలి



**చురకలు విలేకరి, మల్లాపూర్, మే 24 :** మల్లాపూర్ మండలంలోని పలు వివిధ అభివృద్ధి పనులలతో పాటు గ్రామాలకు ఆర్టీసీ బస్సు సర్వీసులు సరిగాలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్‌ను హైదరాబాద్‌లో తన నివాసం లో కలిసి మల్లాపూర్ మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను వివరించగా సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కాగా ఆయనను శాలువాతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ ఘాతంతో గేదే మృతి

**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, మే 24 :** మెట్ పల్లి మండలంలోని ఆత్మకూర్ గ్రామాల్లో విద్యుత్ ఘాతంతో గేదె మృతి చెందింది.శనివారం గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం లక్కం వెంకటేష్ అనే వ్యక్తి యొక్క గేదె గ్రామ పరిధిలో వరి చేనులో కాలిన కొయ్యకలో నిర్లక్ష్యంగా తెగిపడిన సర్వీస్ వైర్ తగిలి గేదె మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.వారిని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరారు.



# ముగిసిన ఆన్ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 24 :** ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల ఆన్ క్యాంపస్ ప్లేస్మెంట్డ్రైవ్ ఉద్యోగాలు పొందిన విద్యార్థులకు నియామక పత్రాలు ట్రినిటీ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం సాయంత్రం 5 గంటల వరకు కొనసాగిన ఉద్యోగ ప్రక్రియ 10 పైగా బహుళ జాతీయ కంపెనీలతో ఆన్ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ లో 212 మంది విద్యార్థులకు పైగా ఉద్యోగాలు పొందడం జరిగింది.ఈ యొక్క ప్రక్రియలో దాదాపుగా 12 బహుళ జాతీయ కంపెనీలు ఫాక్స్ కాన్, ప్రీమియం ఎనర్జీస్, జెన్ టెక్నాలజీస్ టీం లీజ్, ప్రీమియర్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్, టాటా టెలి సర్వీసెస్, ఎం పవర్ ,బీట్స్ సాఫ్ట్ సొల్యూషన్స్, ముత్తూట్ ఫైనాన్స్ శ్రీ రామ్ లైఫ్ మరియు సెంటిలైట్ ఇన్ఫర్మేషన్ తదితర మరెన్నో కంపెనీలు పాల్గొని ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగింది, ఉద్యోగం పొందిన విద్యార్థులకు ట్రినిటీ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ వ్యవస్థాపకులు దాసరి మనోహర్రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైవారి చేతుల మీదుగా ఆయా కంపెనీల నియామక పత్రాలు ఉద్యోగం పొందిన విద్యార్థులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ కళాశాలపై నమ్మకం ఉంచి తమ యొక్క పిల్లలని నమ్మకంతో ఇంజనీరింగ్ చేర్పించి నందుకు వారికి బహుమతిగా బీటెక్ మరియు ఎంబీఏ ఉత్తరులైన 2023,2024 విద్యార్థులు ప్రస్తుతం చివరి సంవత్సరం 2025 చదువుతున్న విద్యార్థులు ప్రతి ఒక్క విద్యార్థికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఒక దృఢ సంకల్పంతో ఈ యొక్క మెగా ఆన్ క్యాంపస్ రిక్రూట్మెంట్ నిర్వహించామని ప్రతి విద్యార్థి ఉద్యోగ అవకాశం పొందే విధంగా తమ యొక్క కళాశాల బృందం చర్యలు తీసుకుంటుందని ఉద్యోగలు పొందిన విద్యార్థులను నియామక పత్రాలు అందజేసి అభినందించడం జరిగింది.ప్రతి ఒక విద్యార్థి ఉద్యోగం లో చేరి ఎక్స్పీరియన్స్ పొంది ఉన్నత మైన కంపెనీలకు ఉద్యోగ అవకాశాలు పొందడం కొరకు ఈ యొక్క ఉద్యోగం పునాదిగా నిలుస్తుందని దీనిని ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకొని ఉద్యోగంలో చేరాలని తద్వారా తమ యొక్క కళాశాలకు మరియు తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు పొందడానికి ఆవశ్యకత ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్. అశోక్ కుమార్,ప్రిన్సిపల్ డాక్టర్ ఎం .గణేష్, ఏవో సురేష్ ,ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఆరిఫ్, డాక్టర్ ప్రవీణ్ కుమార్ హెచ్ ఓ డి లు డాక్టర్ నటరాజన్, రాజిరెడ్డి,స్వాతి, ప్రభాకర్, పద్మిని,చొప్పరి వంశీ,చందు, మరియు రిక్రూట్మెంట్ రిప్రజెంటేటివ్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ

**-మూడు నెలల లోపు ఇందిరమ్మ ఇల్లు కట్టుకొని గృహప్రవేశం చేసుకోవాలి**
**-అదే సి ఎం రేవంత్ రెడ్డి కి మనమిచ్చే గిఫ్ట్**
**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ఏఎంసి డైరెక్టర్ సూడిది రాజేందర్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 24 :** మూడు నెలలలోపు ఇందిరమ్మ ఇల్లు కట్టుకొని లబ్ధిదారులు గృహప్రవేశం చేసుకోవాలి అదే సి ఎం రేవంత్ రెడ్డి కి మనమిచ్చే గిఫ్ట్ అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ఏఎంసి డైరెక్టర్ సూడిది రాజేందర్ లు అన్నారు.ఎల్లారెడ్డిపేట మండలం బాకుర్పల్లి తండా గ్రామపంచాయతీకి చెందిన మాలోత్ లక్ష్మి పుణ్యనాయక్,గుగులోత్ లావణ్య దేవ్ సింగ్ నాయక్ గూగులోత్ పద్మ భాస్కర్ నాయక్,మీనా కీర్తిశేషులు నవీన్ నాయక్లకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు శనివారం లబ్ధిదారులతో కలిసి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం 16 నెలల కాలంలోనే 6 గ్యారంటీలను అమలు పరుస్తూ సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ పరిధిలో ఇల్లులేని నిరుపేదలను ఇందిరమ్మ కమిటీల ద్వారా గుర్తించి 3520 ఇండ్లు మండలంలో 643 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారని మంజూరైన లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి చేతుల మీదుగా ఇటీవలే పంపిణీ చేశారన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు మూడు నెలలలోపు లబ్ధిదారులు కట్టుకొని ప్రభుత్వం ప్రకటించిన ఐదు లక్షల రూపాయలు విడుతలవారీగా తీసుకోవాలని ఆయన సూచించారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారు త్వరీత గతిన నిర్మాణం పనులను పూర్తి చేసుకోవాలని లేకుంటే ఇల్లు మంజూరు పట్టా రద్దుచేసి ఇల్లు నిర్మించుకోవాలని ఉత్సాహం ఉండే అర్హులైన మరో లబ్ధిదారుకు మంజూరు పట్టా ఇవ్వడం జరుగుతుందన్నారు,అంతేకాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో సుమారు అరవై వేల వరకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని త్వరలోనే డీఎస్సీ నిర్వహించి ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేసి ప్రభుత్వ పాఠశాలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నడిపించాలనే దృఢ సంకల్పంతో ఉన్నారన్నారు,కాంగ్రెస్ పార్టీ అంటేనే సబండ వర్గాల ప్రజలకు కన్నతల్లి లాంటి పార్టీ అని ఆయన గుర్తు చేశారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరు కలిసి కాంగ్రెస్ పార్టీ వైపు నిలబడాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.ఏఎంసి డైరెక్టర్ సూడిద రాజేందర్ మాట్లాడుతూ బాకుర్పల్లి తండాలో అరులైన ఇల్లులేని నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు నాలుగు మంజూరు చేయడం జరిగిందన్నారు. అజ్మీర యశ్వంత్ పూల,అజ్మీర జ్యోతి కీర్తిశేషులు రవి,గుగులోత్ నిర్మల శ్రీనివాస్లు ఇల్లులేని నిరుపేదలని వీరికి కూడా ఇల్లు మంజూరు చేస్తే బాకుర్పల్లి తండా గ్రామపంచాయతీలో 100% ఇండ్లు ఉన్న గ్రామ పంచాయతీగా గుర్తించబడి రికార్డ్ సాధిస్తుందన్నారు. ఆర్థిక పరిస్థితి బాగులేని ఇందిరమ్మ లబ్ధిదారుకు మహిళ సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణ సహాయం పొందవచ్చునన్నారు.పది ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క ఇల్లు కూడా మంజూరు కు నోచుకోని బాకూరు పల్లితండా గ్రామపంచాయతీకి చెందిన ఇల్లులేని నలుగురికి ప్రస్తుతం నాలుగు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాకూరు పల్లి తండా గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, తిమ్మాపూర్ మాజీ తాజా సర్పంచ్ రవీందర్ గుప్తా,ఏఎంసి డైరెక్టర్ మండే శ్రీనివాస్ యాదవ్ నాయకులు బండారి బాల్ రెడ్డి,గంటబుచ్చాగౌడ్, రాములు నాయక్,రాజునాయక్ మోహన్ నాయక్ హరీష్ చంద్రు నాయక్ మహేష్, భీమా నాయక్ గెని మానవ్వ హేమని మంగ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల వితరణ

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 24 :** రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలోని జవహర్లాల్ నాయక్ గ్రామంలో భూక్యా భారతి అనే మహిళ ఇటీవల అనారోగ్యంకు గురైంది. భూక్యా భారతికి కాంగ్రెస్ పార్టీ జవహర్లాల్ నాయక్ తండా గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా మోహన్ అధ్వర్యంలో 52500/- విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును వారికి అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్, తిరుపతి, దేవేందర్, రాంరెడ్డి, రవి, హేమాజి తదితరుల పాల్గోన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 24 :** సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు మెరుగైన వైద్యం కోసం ఎంతగానో ఉపయోగపడుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.ఎల్లారెడ్డిపేట గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 12మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, పట్టణ అధ్యక్షులు చెన్నిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ గిరిధర్ రెడ్డి, గుర్రపు రాములు , బండారి బాల్ రెడ్డి, గంట బుచ్చాగౌడ్ , రఫీక్ , పందిర్ల శ్రీనివాస్ గౌడ్, కనకరాజు, అంతేర్పు, గోపాల్, బుచ్చిలింగి సంతోష్ గౌడ్, శంకర్, మిరియాల్కర్ చంధు, దర్మేంధర్, తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన కేకే మహేందర్ రెడ్డి





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 24 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మజీద్ ప్రమాదవశాత్తు కాలుకు గాయం అవ్వగా శనివారం కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు.గాయం ఎలా జరిగిందని అడిగి తెలుసుకున్నారు. కాలు లెగ్మెంట్ చాలా సున్నితమైనదని, తగు జాగ్రత్తలు వహించాలని సూచించారు.అనంతరం ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలో నివాసమై ఉంటున్న కాంటాక్టర్ ఆజీజ్బాయి తల్లి ఆనారోగ్యంతో ఇటివల మరణించింది ఈ విషయం తెలుసుకున్న కేకే మహేందర్రెడ్డి తన ఇంటికి వెళ్లి అజీజ్ భాయి ని అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, పట్టణ అధ్యక్షుడు చెన్ని బాబు, నాయకులు వంగ గిరిధర్ రెడ్డి, రవీందర్ రెడ్డి , ఇమామ్ బాయి, రాజ్ కుమార్, అంతేర్పుల గోపాల్, పందిళ్ళ శ్రీనివాస్ గౌడ్ ,రవి, గన్న శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సయ్యద్ జావిద్ పాషాకు స్ఫూర్తి పురస్కారం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 24 :** ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ కి చెందిన సయ్యద్ జావిద్ పాషాకు వసుంధర విజ్ఞాన మండలి వారు స్ఫూర్తి అవార్డుకు ఎంపిక చేశారు.జూన్ నెల 10వ తేదీన హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమంలో వసుంధర విజ్ఞాన వికాసం మండలి యొక్క పురస్కారాన్ని అందజేస్తారు.. గత కొన్ని సంవత్సరాలుగా మోటివేషనల్ స్పీకర్ గా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు.. శిక్షకునిగా..వారిలో మోటివేషన్ కల్పించి.. బహుమతులను ఇచ్చి ప్రోత్సహించి.. పేద విద్యార్థులు చదువుకు సహాయం చేస్తున్న జావిద్ పాషాను వసుందర విజ్ఞాన వికాసం మండలి వ్యవస్థాపక అధ్యక్షులు మధు ధర్మారెడ్డి ఆధ్వర్యంలో మండలి జ్యూరీ కమిటీ గుర్తించి ఎంపిక చేసింది.

# వర్షాలు సమృద్ధిగా కురవాలని,,,,ప్రత్యేక పూజలు

**-పాడిపంట పిల్లా జెల్లా సల్లంగా చూడాలని**
**శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 24 :**

పాడిపంట పిల్లా జెల్లా సల్లంగా చూడాలని వర్షాలు సమృద్ధిగా కురవాలని,,,,,,,,కోరుతూ నారాయణ పురం గ్రామస్తులు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాలలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.అకాల వర్షాలు కురవకుండా పంట పొలాలను కాపాడాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేసి దేవాలయాలలో వేసిన ముడుపును శనివారం గ్రామ పురోహితులు ముడుపులు విప్పారు.ఈ సందర్భంగా గోపాల్ చారి శివశాస్త్రిలు ప్రత్యేక పూజలు చేసి ఈ సంవత్సరంలో ఉగాది రోజున వరి పంట దెబ్బ తినకుండా వడగళ్ల వర్షాలు రాకుండా ముడుపు వేయడం జరిగింది పంటలు సమృద్ధిగా పండి రైతులు తమ పంటలను అమ్మివేశారు దీనితో రైతులు గ్రామస్తులందరూ కలిసి సంతోషంతో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య ఆలయ కమిటీ చైర్మన్ హనుమాన్లు రామాలయ కమిటీ చైర్మన్ మేతె లక్ష్మారెడ్డి నాయకులు నిమ్మ మల్లారెడ్డి మెరుగు గోవర్ధన్ నల్ల పరుశురాములు సుధాకర్ రెడ్డి నారాయణ రావుకొండయ్య పాల్గొన్నారు.

# సివిల్ విభాగం జి.యంకు ఆత్మీయ సన్మానం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 24 :** సింగరేణి సంస్థఆర్జీ3 జి.ఎం. కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న కార్పోరేట్ సివిల్ విభాగం జనరల్ మేనేజర్ తిరుకోటి సూర్యనారాయణ ను రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, ఏరియాలోని వివిధ గనులు,విభాగాధిపతులతో కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుకోటి సూర్య నారాయణ సింగరేణి సంస్థలో సుమారు 36 సంవత్సరాలకు పైగా వివిధ ఏరియాల లోని గనులు,విభాగాలలో,వివిధ హోదాలలో విధేయతతో, అంకిత భావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు. సివిల్ విభాగానికి సంబంధించి పలు సంస్కరణలు చేపట్టి ఉన్నతాధికారుల మన్ననలు పొందారన్నారు.ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్లు వై.వి.శేఖర బాబు, కె.యాదయ్య, ఫైనాన్స్ ఏజియం పి.శ్రీనివాసులు,సివిల్ ఏజిఎం పి.నాగేశ్వరరావు,ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్,విభాగాధిపతులు పి.రాజారెడ్డి,రాజేంద్ర కుమార్, జనార్ధన రెడ్డి, పి.డి.సుధాకర్, చంద్రశేఖర్, రామారావు, రమేష్, గుర్రం శ్రీహరి, ఐలయ్య, రాజేశ్వరి ఇతర అధికారులు పాల్గొన్నారు.




## ఓసి 1 గని ఉద్యోగులు

# నల్ల బ్యాడ్జీలతో నిరసన



**-నూతన బదిలీ విధాన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలి**
**-ఐఎన్టీయూసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 24 :** సింగరేణిలో ఉద్యోగుల బదిలీలపై నూతన విధానంపై యాజమాన్యం జారీ చేసిన ఉత్తర్వులను నిరసిస్తూ, రద్దుచేయాలనీ డిమాండ్ చేస్తూ ఆర్జి3 ఓసి1 గనిలో ఐఎన్టియూసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గని పిట్ కార్యదర్శి వెంకటస్వామితో కలిసి మాట్లాడిన తిరుపతి యాదవ్ గెలిచిన సంఘాలకు కనీస సమాచారము, అనుమతి లేకుండానే కార్మిక వ్యతిరేక ఉత్తర్వులను జారీ చేసిన యాజమాన్యం వెంటనే ఉత్తర్వులు వెనుకకు తీసుకోవాలని లేనిపక్షంలో తీవ్ర పోరాటాలకు ఐఎన్టియూసి సిద్ధమని, కార్మిక వ్యతిరేక చర్యలను ఐఎన్టీయూసీ సహించదని యాజమాన్యాన్ని హెచ్చరించారు.ఈ విషయంలో ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ గారు చైర్మన్ గారికి కలిసి లేక ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు కొట్టే రామచంద్రరావు, సయ్యద్ సలీం, కొండలరావు, ఆకుల శ్రీనివాస్, మదనయ్య, గంధం శ్రీనివాస్ తదితరులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా టీపీసీసీ చీఫ్

# మహేశ్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు




**చురకలు ప్రతినిధి,కరీంనగర్ మే 24 :**

సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నగర కాంగ్రెస్ కార్యాలయంలో మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండి తాజొద్దీన్, కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ గుండేటి శ్రీనివాస్ రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు వారు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మహేశ్ కుమార్ గౌడ్ చేసిన సేవలను గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణలో కాంగ్రెస్ తిరుగులేకి శక్తిగా ఎదుగుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అక్బర్, ధన్నాసింగ్ ,ఉమాపతి,తోట అంజయ్య,సుదర్శన్, జీడి రమేష్,అస్తపురం రమేష్, పెద్దిగారి తిరుపతి,గడమల శ్రీనివాస్,సయ్యద్ లైక్, కమ్రుద్దీన్,బీసీ సెల్ నాయకులు లింగమూర్తి, గాలి అనిల్ కుమార్, ముల్కల యోనా,మహమ్మద్ ఇమ్రాన్, మహమ్మద్ మిరాజ్,బషీర్, భారీ, అష్రఫ్,హనీఫ్ మాసూమ్ ఖాన్,లక్కీరెడ్డి కిరణ్ రెడ్డి,ముల్కల కవిత,మొహమ్మద్ షబానా,అస్తపురం తిరుమల,ఊరడి లతా,శిల్ప తదితరులు పాల్గొన్నారు.

# పీసీసీ అధ్యక్షుడు మహేష్ జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 24 :** తెలంగాణ పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు పెద్దపల్లిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు భూషణవేన సురేష్ గౌడ్ ఆద్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. జెండా వద్ద నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్. రాజయ్య, మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ మస్రత్ సురేష్ గౌడ్ తో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. రానున్న రోజుల్లో పీసీసీ అధ్యక్షునిగా మహేష్ కుమార్ గౌడ్ ఆద్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ కు ఫోన్ల ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్ గౌడ్, బూతగడ్డ సంపత్, బండారి సునీల్ గౌడ్, ఫయాజ్, జయప్రకాష్, రేగుంట సురేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆందోళన చెందవద్దు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 24 :** వర్షాలతో వరి ధాన్యం తడిసిన రైతులు ఆందోళన చెందవద్దని పాలకుర్తి మండలం కన్నాల సింగల్ విండో చైర్మన్ బయ్యపు మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన పాలకుర్తి మండలం లోని ఎలుకలపల్లి గ్రామంలో గల వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నడిచే వరి కొనుగోలు కేంద్రంలో తడిసిన వారి ధాన్యాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు అపోహలకు పోకుండా ఉండాలని ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తుందని పేర్కొన్నారు. చాలా వరి కొనుగోలు కేంద్రాల్లో పూర్తయిందని కేవలం కొద్ది మాత్రం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మిగిలిందని పేర్కొన్నారు. ఆయన వెంట పాలకుర్తి వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ కేడీసీసీ కార్యదర్శి సదయ్య రైతులు సారయ్య మరిపల్లి కమలాకర్ ఆసం శంకర్ జాజిమొగ్గల శ్రీను సంఘం రాజయ్య జాజిమొగల రాజయ్య రైకల్ పాల్గొన్నారు.

# పాలిసెట్‌లో జ్ఞానదీప్ విద్యార్థుల ప్రతిభ

**-పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలో జ్ఞాన దీప్ విద్యార్థులు స్టేట్ ర్యాంకులు**





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 24 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామం లోని జ్ఞాన దీప్ హై స్కూల్ విద్యార్థులు శుక్రవారం విడుదలైన పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలో సి హెచ్ సాత్విక్ రెడ్డి స్టేట్ 3586,జె. స్నేహిత్ చరణ్ 9346 స్టేట్ ర్యాంక్ సాధించినట్లు పాఠశాల చైర్మన్ మిట్టపల్లి లక్ష్మినారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను తల్లిదండ్రుల ను కృషిచేసిన ఉపాధ్యాయులను అభినందించారు

# విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-టీజీ ఎన్పిడిసీఎల్ ఎస్ఈ సాలియా నాయక్**



**చురకలు విలేకరి, జగిత్యాల మే 24 :** రాష్ట్ర వాతావారణ శాఖ రాబోవు రోజుల్లో భారీ వర్షాలు ఉన్నాయన్న నిర్ధేశాల నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులు, ముఖ్యంగా రైతులు విద్యుత్ ప్రమాదాల పట్ల అత్యంత జాగ్రత్త వహించాలని జగిత్యాల సర్కిల్ సూపెరిండెంట్ ఇంజనీర్ సాలియా నాయక్ స్పష్టం చేశారు.శనివారం ఆయన మాట్లాడుతూ రైతులు, వినియోగదారులు సొంతంగా విద్యుత్ కు సంబంధించిన పనులు ఎట్టి పరిస్థితిల్లో చేయకూడదని తెలిపారు. తెగిపడిన, వేలాడుతున్న,వదులుగా, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను తాకరాదు,ప్రమాదకరంగా ఉన్నటు వంటివి గమనించిన వెంటనే సంబందిత విద్యుత్ సిబ్బందికి టీజీ ఎన్పీడీసీల్ టోల్ ఫ్రీ .1912 ద్వారా తెలియచేయగలరన్నారు. ఇండ్లలో బట్టలు ఆరవేసే జి.ఐ దండెం, వైర్ల వలన విద్యుత్ వైర్ల లో ఇన్సులేషన్ సరిగ్గా లేకపోవడం వలన దండెములకు విద్యుత్ సరఫరా అయ్యి షాక్ గురయ్యే ప్రమాదం ఉందని, కనుక ప్లాస్టిక్ దండెములను ఉపయోగించాలని, తద్వారా విద్యుత్ ప్రసారం కాకుండా విద్యుత్ ప్రమాదాలను నియంత్రించ వచన్నారు. ఇంటి ముందు రేకులకు కూడా విద్యుత్‌సరఫరా అయ్యే ప్రమాదం ఉందని వివరించారు.కనుక స్థంభం నుండి విద్యుత్ సరఫరా అయ్యే వైర్లను ఎట్టి పరిస్థితుల్లో దండెంలకు, రేకులకు తగలకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు.పశువుల యాజమానులు మేతకు తీసుకువెళ్ళినప్పుడు కరెంట్ ట్రాన్స్ఫార్మర్లు , స్థంబాలు దగ్గరికి వెళ్లకుండా కాపరి వాళ్ళు జాగ్రత్త వహించాలని కోరారు . ఒక వేళా కరెంట్ వైర్లు కింద పడి ఉంటె కాపరి వాళ్ళు గమనించి పశువులను వాటిని తాకకుండా అప్రమత్తం చేయాలని కోరారు.ఇంటి వైరింగ్‌కు సరైన ఎర్తింగ్ చేయండి మరియు నాణ్యమైన ప్లగ్గులు మరియు సెల్‌ఫోన్ చార్జర్లను ఉపయోగించాలన్నారు. సెల్ ఫోన్ ఛార్జింగ్ పెట్టి తడి చేతులతో తాకి మాట్లాడం వలన షాక్ కు గురై చనిపోతున్నారు. దయచేసి చార్జింగ్ బంద్ చేసి మాట్లాడవలసిందిగా వినియోగదారులను కోరారు ఎవరికైనా పొరపాటున కరెంట్ షాక్ సంభవిస్తే దగ్గరలోని వ్యక్తులు షాక్ కు గురైన వ్యక్తిని రక్షించాలన్న ఆతృతతో ప్రమాదం సంభవించిన వ్యక్తిని ముట్టుకోరాదు. షాక్‌కు గురైన వ్యక్తిని వేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని (కర్ర, ప్లాస్టిక్ లాంటి) వస్తువులను వాడడమే సరియైన పరిష్కారమన్నారు. వినియోగదారుల గృహాలలోని నాణ్యమైన వైరింగ్ లేక పోవడం వల్ల,నాసిరకం విద్యుత్ పరికరాలు వాడటం వలన, రైతులు స్విచ్ బోర్డు, మోటార్ స్టార్టర్ ల దగ్గర భద్రత ప్రమాణాలు (ఎర్తింగ్) పాటించక పోవడం వలన విద్యుత్ ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయన్నారు. రైతులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం నాణ్యతలేని వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున, కరెంటు మోటార్లను కాని, పైపులను కాని, ఫుట్ వాల్వులను కాని ఏమరపాటుతో తాకకూడదు.వ్యవసాయ పంపుసెట్లను మరియు స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయవలెను. విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయబడని పరికరాల వల్లే జరుగుతాయని,ఎర్త్ చేయబడని మోటార్లు, స్టార్టర్లు,జి.ఐ. పైపులు మరియు ఫుట్ వాల్వు తాకడం అత్యంత ప్రమాదకరం.ఎర్తింగ్ అనేది చాలా సులభంగా చేసుకోవచ్చన్నారు.రైతులు, వినియోగదారులు స్వయంగా చిన్న మరియు పెద్ద కరెంట్ పనులను సొంతంగా చేసుకొని నిండు ప్రాణాలు కోల్పుతున్నారని, చాల బాధాకరమని , అర్హత కలిగిన ఎలెక్ట్రిషియన్‌తో పనులు చేసుకోగలని విజ్ఞప్తి చేస్తున్నారని, విద్యుత్ కంచెల వలన రైతులకు ప్రమాదాలు సంభవిస్తున్నాయి.కావున రైతులు అప్రమతంగా ఉండాలని, ఎవరైనా విద్యుత్ కంచెలు ఏర్పాటు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయాలని కోరుతున్నాము.విద్యుత్ కంచె ఏర్పాటు చేయడం చట్ట రీత్యా నేరం అని ఆయా రైతులకు తెలుపగల రన్నారు.విద్యుత్ సిబ్బంది చేయదగిన పనులు అనగా, ట్రాన్స్ ఫార్మర్ల వద్ద అధికారంగా ప్యూజులు మార్చడం, రిపేరుచేయడం,ఎబి స్విచ్లు ఆపరేట్ చేయడం మరియు కాలిన తీగలను సరిచేయడం ప్రమాదకరమన్నారు. మోటారు రిపేరు అర్హత గల ఎలక్ట్రీషియన్‌తో రిపేర్లు చేయించాలని, వ్యవసాయ మోటార్లకు మరియు గృహాలలో నాణ్యత గల,అతుకులు (జాయింట్స్ ) లేని సర్వీసు వైరును మాత్రమే ఉపయోగించాలని,గ్రామీణ వినియోగదారులు తమ పరిధిలోని క్షేత్రస్థాయి విద్యుత్ సిబ్బంది లైన్మెన్,లైన్ ఇన్స్పెక్టర్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ మరియు సబ్ ఇంజనీర్ , సెక్షన్ ఆఫీసర్లను సంప్రదించి వారి సేవలను పొందాలన్నారు.

# మెట్‌పల్లిలో విజయవంతమైన తిరంగాయాత్ర



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మే 24 :** ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడంపట్ల శనివారం మెట్ పల్లి పట్టణంలోని బిజెపి పట్టణ అధ్యక్షుడు బొత్త రమేష్ ఆధ్వర్యంలో తిరంగాయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు,కార్యకర్తలు జాతీయ జెండాలతో పాత బస్టాండ్ నుండి కొత్త బస్టాండ్ వరకు యాత్ర నిర్వహించారు. అనంతరం జిల్లా బిజెపి అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర నాయకులు డా.రఘులు మాట్లాడుతూ భారత సైన్యం ప్రదర్శించిన ధైర్యసాహసాలు. దేశరక్షణకు చేసిన సేవలను ప్రశంసించారు. దేశ ప్రజలు సైన్యానికి కృతజ్ఞతలు తెలుపాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు చెట్పల్లి సుఖేందర్ గౌడ్, రుద్ర శ్రీనివాస్, వడ్డెపెల్లి శ్రీనివాసన్, నరేందర్.సదాశివం, శ్రీకర్ గౌడ్, చెట్పల్లి మీనా, దోనికెల సవీణ్, వెంకట్ రెడ్డి, సత్యనారాయణ, సాయి, రఘు, రాఘవరెడ్డి, నాగేష్, దేవరాజం, విజయ్, భాస్కర్, రాజేందర్, లావణ్య, ఆశోక్, అనిల్, రమేష్, రాకేష్, శ్రీనివాస్, రాజారెడ్డి, రూపేష్, శ్రీనివాస్, విజయ్, రాజారెడ్డి, భూమా రెడ్డి, వివేక్, వెంకటేష్, శ్రీనార్, శ్రీనివాస్, రాము, రవీందర్, హనుమాన్లు, దత్తు,యాసిన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు



**చురకలు విలేకరి, బీర్పూర్, మే 24 :** రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్. లత అన్నారు. శనివారం బీర్పూర్ మండలంలోని కందికుంట గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె అధికారులతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, రైతులు ఎవరు ఆందోళన చెందవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కొల్ముల రమణ, రైతులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 24 :** జగిత్యాల నియోజకవర్గానికి చెందిన పలువురు లబ్దిదారులకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను శనివారం మాజీ జడ్పి చైర్పర్సన్ దావ వసంత సురేష్ లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మ గంగాధర్, తేలు రాజు, మహేష్, సాయిరెడ్డి, పడాల సత్యం, యోహన్, లబ్దిదారులు పాల్గొన్నారు.

# గోవుల అక్రమ రవాణాను అరికట్టాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మే 24 :** మెట్ పల్లి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆర్డీఓ, తహసీల్దార్, మెట్ పల్లి సిఐలకు బక్రీద్ సందర్భంగా గోవుల అక్రమ రవాణాను నియంత్రించాలని కోరుతూ శనివారం నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకలు మాట్లాడుతూ గోరక్ష చట్టం అమలు చేయాలని, సకల దేవత స్వరూపం గోమాత హిందువుల ఆరాధ్య దేవతగా పూజిస్తున్నామని, వాటిని విచ్చలవిడిగా వధించి వ్యాపారం చేస్తున్నారని, దీనిని వెంటనే నియంత్రించాలన్నారు.ఈ కార్యక్రమంలో విహెచ్ పి ప్రఖండ కార్యదర్శి మర్రి భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు పోహార్ తుకారాం, నగర అధ్యక్షుడు అరిగేల సత్యనారాయణ, నగర ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్, నగర కార్యదర్శి వేములవాడ రాజశేఖర్,గో రక్షక్ర ప్రముఖ్ బోండ్ల రమేష్,గొనె వినయ్,వాగిలే వంశీ,ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



**చురకలు విలేకరి, బీర్పూర్, మే 24 :** అకాల వర్షాలకు తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు గర్షకుర్తి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని మోతినగర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి తడిసిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోయి రైతులు ఆందోళణ చెందుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవడానికి చర్యలు తీసుకోవాలని, తడిసిన ధాన్యంతో పాటు మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# సమాజంలో జరుగుతున్న హింసకు సఖి అండగా నిలుస్తుంది



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 24 :** లింగ సమానత్వం పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ప్రభుత్వ ఉపాధ్యాయులకు శనివారం స్థానిక ప్రభుత్వ ఓల్డ్ హై స్కూల్ లో జరుగుతున్న వృత్యంతర శిక్షణ కార్యక్రమానికి జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తేజస్ ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా సఖి సెంటర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం సమాజంలో స్త్రీలు, బాలికలు ఎదుర్కొంటున్న గృహహింస పనిచేసే చోట లైంగిక వేధింపులు హత్యాచారాలు, సఖి కేంద్రం వారు అందించే 5 రకాల సేవలను సఖి ఉద్యోగులు వారికి వివరించారు. టోల్ ఫ్రీ నెంబర్ 181, మహిళ హెల్ప్ లైన్, ఇంటర్నల్ కంప్లైంట్ బాక్స్ గురించి వారికి వివరించారు.

